

7

## ఉల్లంఘనలకు 'చెక్'

- ఎన్నికల కోడ్ అమలుకు పోలీసుల పటిష్ఠ చర్యలు
- డబ్బు, మద్యం రవాణాపై నిఘా
- నిర్మల్ జిల్లాలో 12 చెక్‌పోస్టులు
- విస్తృతంగా వాహనాల తనిఖీలు
- రంగంలోకి ఫ్లయింగ్ స్క్వాడ్స్


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం । 28 నవంబర్ 2025 । ■ 12 పేజీలు




# మొదలైన నామినేషన్ల పర్వం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

- మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- సర్పంచ్, వార్డులకు నామినేషన్లు వేస్తున్న అభ్యర్థులు
- ఆదిలాబాద్ జిల్లాలో తొలి రోజు సర్పంచ్‌కు 32
- ఆయా వార్డు స్థానాలకు 15 నామినేషన్లు
- నిర్మల్ జిల్లాలో సర్పంచ్ 89, వార్డు సభ్యుల స్థానాలకు 26
- మంచిర్యాల జిల్లాలో సర్పంచ్ 25, వార్డు సభ్యుల స్థానాలకు 14 నామినేషన్లు
- కుమ్రంభీం జిల్లాలో సర్పంచ్‌లకు 15, వార్డు స్థానాలకు 4 నామినేషన్లు
- సెంటర్ల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు పోలీసులు
- మంతనాలు జరుపుతున్న అభ్యర్థులు
- ఈనెల 29న ముగియనున్న మొదటి విడత నామినేషన్ల స్వీకరణ

స్థానిక పోరులో తొలిఘట్టం మొదలైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమైంది. సర్పంచ్, వార్డు సభ్యులకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. తొలి నామినేషన్ల పర్వానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అన్ని కేంద్రాల్లో ఉదయం 10.30ల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరించారు. మొదటి రోజు నామినేషన్లు తక్కువగా వచ్చినా నేడు, రేపు ఎక్కువగా దాఖలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఎన్నికల అధికారులు సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారులు, కలెక్టర్లు పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ల స్వీకరణ సెంటర్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సెంటర్లవద్ద పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. సమస్యాత్మక గ్రామాల్లో నిఘా పెంచారు. మరో వైపు గ్రామాల్లో అభ్యర్థులు పార్టీల మద్దతు కోసం మంతనాలు జరుపుతున్నారు. ప్రధాన పార్టీల మద్దతుదారులు నామినేషన్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుటున్నారు. పోటీ ఎక్కువగా ఉన్నచోట ఆశావహులను ఆయా పార్టీల నేతలు బుజ్జగించే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా తొలిరోజు నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసింది.

10



11

## అదృశ్యమైన బాలిక.. బావిలో శవమై

- 3 రోజుల క్రితం బాలిక అదృశ్యం
- వ్యవసాయ బావిలో మృతదేహం
- చంపి పడేసినట్లు అనుమానాలు
- ఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ
- నంబాల గ్రామంలో విషాద ఛాయలు

అభం శుభం తెలియని అమాయకురాలు.. తల్లిదండ్రుల గారాల పట్టి.. ఆస్తి పాస్తులు లేకపోయినా.. ఇద్దరు పిల్లలతో ఆ దంపతులు ఉన్నంతలో సంతోషంగా ఉంటున్నారు. ఎవరితోనూ వారికి గొడవలు లేవు.. ఆస్తి తగాదాలూ లేవు. కానీ, మూడు రోజుల క్రితం వారి ఏడేళ్ల కూతురు అదృశ్యమైంది. ఆరుబయట ఆడుకుంటుందని తల్లిదండ్రులు భావించారు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. చివరకు పోలీసులను ఆశ్రయించారు. తమ కూతురు క్షేమంగా వస్తుందని భావించిన ఆ తల్లిదండ్రులకు గురువారం గుండెలు పగిలే సమాచారం అందింది. కనిపించకుండా పోయిన కూతురు బావిలో శవమైతేలింది. ఈ ఘటన దండేపల్లి మండలం నంబాల గ్రామంలో చోటు చేసుకుంది.

భారీగా తరలివచ్చి..

## స్వాగతం పలికి

- అనారోగ్యతో చికిత్స పొంది మంచిర్యాలకు వచ్చిన ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు
- ప్రత్యేక హెలికాప్టర్‌లో జిల్లాకు..
- పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు, అనుచరులు..

11



అభయారణ్యంలో

## కాలుమోపిన పులి

- ఇంధన్‌పల్లి అటవీప్రాంతంలో సంచారం
- మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ నుంచి రాక
- అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు
- సీసీ కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణ
- చంపిన ఆవును తిన్నట్లుగా గుర్తింపు
- గోప్యంగా ఉంచుతున్న అధికారులు..

గూడెంకు ఈసారీ

## పంచాయతీ ఎన్నికలు లేనట్లే

- సర్పంచ్ స్థానం ఎస్టీకి కేటాయింపు
- అర్హుల్లేక నిలుస్తున్న ఎలక్షన్
- 38 ఏళ్లుగా ఇదే తంతు
- నామినేషన్ల కోసం వేచి ఉన్న అధికారులు




7

ఆ ఊరి పేరు గూడెం.. దీనిని గిరిజన గ్రామం అనుకుంటే పొరబడ్డట్లే.. పేరును బట్టి అప్పటి ప్రభుత్వం ఎస్టీకి కేటాయించింది. కానీ ఇక్కడ ఒక్క గిరిజనుడు కూడా లేకపోవడం గమనార్హం. ఎప్పుడు ఎలక్షన్‌లు వచ్చినా దీనిని ఎస్టీకి కేటాయించడం పరిపాటిగా మారింది. గత 38 ఏళ్లుగా ఇక్కడ ఎన్నికలు జరుగడం లేదంటే ఆశ్చర్యానికి అందరిని గురిచేస్తున్నది.



# ఎన్నికలకు పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు

- పంచాయతీ ఎన్నికలకు పోలీస్ శాఖ ఏర్పాట్లు
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి
- ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలి
- సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయాలి
- ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించాలి
- సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాలి
- 50వేలకు మించినగదు తరలిస్తే పత్రాలు ఉండాలి
- ఎన్నికల ఏర్పాట్లపై ఎస్పీ అఖిల్ మహాజన్ సమీక్ష

**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తి సంసిద్ధంగా ఉందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం ఆదిలాబాద్ ఎఆర్ హెడ్ క్వార్టర్ లో సిబ్బందితో సమావేశం నిర్వహించి, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే లేదా సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలని, అలాగే సమస్యాత్మక ప్రాంతాలలో ఎన్నికల రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎన్నికల రోజు ప్రత్యేకంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి సమాచార వ్యవస్థ సాధ్యం గాని ప్రదేశాలలో షాడో జోన్ లలో ప్రత్యేకంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను వినియోగించాలని సూచించారు. అత్యధిక జనాభా ఉన్న గ్రామ పంచాయతీల నందు బైక్ పెట్రోలింగ్ ద్వారా గస్తీ నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎస్ఎస్‌టి మరియు ఎఫ్ఎస్‌టి బృందాలను నెలకొల్పినట్టు ఎలాంటి సమాచారం ఉన్న వారికి తెలియజేయాలని తెలిపారు. 50 వేల కంటే ఎక్కువగా నగదు తరలించే సమయంలో సరైన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలను కలిసి ఉండేలా రూట్ మొబైల్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. 100 మీటర్ల లోపు 20 మీటర్ల లోపు ఉన్న నియమ నిబంధనలు పాటించేలా, ఎలాంటి ర్యాలీలు సభలు ఉన్న అనుమతులు తీసుకునేలా అవగాహన కల్పించాలి. ప్రజలకు నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణ జరిగేలా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బేసిక్ పోలీసింగ్ మరియు విజిబుల్ పోలింగ్ ప్రతి ఒక్కరు నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయాలని, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా అరికట్టాలని తెలిపారు. పట్టణంలో బీట్ సిస్టం సక్రమంగా అమలు చేయాలని, దీని ద్వారా నేరాల నియంత్రణ దొంగతనాల నివారణ, సాధ్యమవుతుందని తెలిపారు. రౌడీ షీటర్లను సస్పెక్ట్ షీటర్లను తనిఖీ చేస్తూ ఉండాలి అన్నారు. వర్టికల్స్ బాధ్యత ప్రతి ఒక్కరికి కేటాయించి వాటిని సక్రమంగా నిర్వహించాలన్నారు. కేసుల నందు శిక్షణ శాతం పెరిగేలా పరిశోధన దర్యాప్తు జరగాలన్నారు. జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలు లేకుండా అరికట్టాలన్నారు. సిబ్బంది నీతి,నిజాయితీ విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. ప్రస్తుతం సమాజంలో సమస్యలు సృష్టించే వారిని దౌర్జన్యాలు దోపిడీలు చేసేవారిపట్ల రౌడీ షీటర్ ఏర్పాటు చేయాలన్నారు. విడిసి ఆధిపత్యాన్ని కట్టడి చేసేలా చర్యలు చేపట్టాలి. నేర సమీక్ష సమావేశంలో భాగంగా కేసుల నిర్వహణ, దర్యాప్తు, పరిశోధన, ప్రస్తుత స్థితిగతులపై పూర్తిగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు కాజల్ సింగ్ ఐపీఎస్, బి సురేందర్ రావు, ఎఎస్పి పి మౌనిక ఐపిఎస్, డిఎస్పిలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్,జిల్లా సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు, కమ్యూనికేషన్, డిసిఆర్బి, ఎన్ఐబి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా చౌటుప్పల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలలో బంగారు పతకం, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీలలో, రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం, బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్ర జట్టుకు ఎంపికైన 4 మంది విద్యార్థినులు రజత పతకం సాధించిన జిల్లా జట్టు కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించి జిల్లా పేరును నిలబెట్టాలని తెలిపారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అదే విధంగా క్రీడలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులకు తర్ఫీదు అందించిన కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి మడావి శేషు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పుర్క ఉద్ధవ్, కోచ్ లు తిరుమల, విద్యాసాగర్, అరవింద్, పిడిలు మీనా రెడ్డి, లక్ష్మణ్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల్లో

# సత్తా చాటుదాం

## బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయింది

## మంత్రి జి.వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని మంత్రి వివేక్ తెలిపారు. మందమర్రి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్మిక గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార అహంకారంతో అవినీతిలో మునిగిపోయిందని, ఆ అవినీతిని గుర్తించిన ప్రజలు 2023లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 25 వేల మెజారిటీతో గెలవడం ఎవ్వరూ ఊహించనిది అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా హైప్ కోసం, సర్వేల కోసం 20 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు అందజేస్తున్నట్టు తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు. కానీ మా ప్రభుత్వం వస్తే వెంటనే పేదలకు న్యాయం జరుగుతోంది. దొడ్డు బియ్యాన్ని ఆపి సన్న బియ్యం అందిస్తున్నాం అని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయం ఖాయమని, మంచి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇటీవల మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన రఘునాథ్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మానించారు.

## ఎన్నికల పరిశీలకులు

# ఆయేషా మస్రత్ ఖానం కలిసిన కలెక్టర్

**నిర్మల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు పరిశీలకులుగా నియమించబడి, జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయేషా మస్రత్ ఖాన్ ను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఉదయం అటవీ శాఖ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, అబ్జర్వర్‌కు పూల మొక్కను అందించారు. అనంతరం ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.



# ఈ వార్డెన్ మాకు వద్దు సార్



**బోథ్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో అన్నంలో పురుగులు వస్తున్నాయంటూ విద్యార్థులు ఐటీడీఏ పీవో కు ఫిర్యాదు చేయడంతో ఏటీడీఓ సుచంతన్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడి గత రెండు రోజులుగా విచారణ జరిపారు. అయితే గురువారం ఏటీడీఓ అధికారితో విద్యార్థులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులు మాట్లాడుతూ అన్నంలో పురుగులు వస్తున్నాయని, ఫిర్యాదు చేసిన వారి మీద వార్డెన్ కక్ష గడుతున్నారని కావాలనే వాళ్లను టార్గెట్ చేస్తున్నారని అంతేకాదు.. ఈ వార్డెన్ సారు మాకు వద్దంటూ లేకుంటే రోడ్డు పై ధర్నా చేస్తామని అన్నారు. ఏటీడీఓ విద్యార్థులకు ఎంత నచ్చజెప్పినా విద్యార్థులు వినకుండా వార్డెన్ ను వెంటనే తొలగించాలని వేరే సార్ ను నియమించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఏటీడీఓ విద్యార్థులతో మాట్లాడుతూ మీ సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ విషయంపై హాస్టల్ వార్డెన్ నాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచుదామని అనుకుంటే.. లేనిపోనివి కల్పించుకుని చెబుతున్నారని నేను తప్పు చేస్తే ఏ చర్యకైనా సిద్ధమన్నారు. ఏటీడీవో సుచంతన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భోజనంలో పురుగులు వస్తున్నాయి అనడంతో భోజనాన్ని పరీక్షించామని, విద్యార్థులు వార్డెన్‌పై ఆరోపిస్తున్న విషయాలపై వార్డెన్‌తో చర్చించామని తుది నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

# ముధోల్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**ముథోల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన ముధోల్‌లోని మజీద్ చౌక్ సమీపంలో గడ్డమొల్ల రమేష్ అనే వ్యక్తి ఇల్లు ప్రమాదవశాత్తు ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఇంట్లో ఉన్న కిరాణా షాప్ కు సంబంధించిన సామాగ్రి రెండు లక్షలు, బీరువాలో ఉన్న నగదు, బంగారు నగలు నాలుగు లక్షలు మొత్తం ఆరు లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ వల్ల వ్యాపించిన మంటలను గమనించిన చుట్టుపక్కల వాళ్లు వెంటనే స్పందించి వ్యాపించకుండా ప్రయత్నం చేయడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. ఇంట్లో ఉన్న సిలిండర్ కు మంటలు వ్యాపించకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ప్రమాదంలో ఆర్థిక నష్టం వాటిల్లడంతో ఆదుకోవాలని బాధితుడు కోరారు.



# నామినేషన్‌ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- హెల్ప్ డెస్క్‌లో సిబ్బంది అందుబాటులో ఉండాలి
- రోజువారీగా నామినేషన్ల వివరాలు అందజేయాలి
- ఎన్నికల పరిశీలకులు అయేషా మస్రత్ ఖానం




**లక్ష్మణచాంద, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మణచందా మండలంలోని వద్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు, కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పరిశీలకు మాట్లాడుతూ, హెల్ప్ డెస్క్‌లో సిబ్బంది అందుబాటులో ఉంటూ, అభ్యర్థులకు సమాచారం ఇవ్వడంలో సహాయపడాలన్నారు. అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని వివరించారు. కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అన్ని రకాల ఫారాలను తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రోజువారీగా నామినేషన్లకు సంబంధించి వివరాలన్నింటినీ తమకు అందజేయాలని వివరించారు. ప్రతిరోజు దాఖలు అయిన నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలి

- ఎన్నికల వ్యయంపై ప్రత్యేక బృందాలతో పరిశీలన
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)** జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఎఫ్‌ఎస్‌టి-ఎస్‌ఎస్‌టి బృందాలతో కలెక్టర్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదన్నారు. ఎన్నికల ప్రచార పత్రాల్లో ప్రింటింగ్ ప్రెస్ వివరాలు తప్పనిసరిగా ఉండాలని, ప్రెస్ యజమానులకు సూచించారు. బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేసి, ఉల్లంఘనలు గమనించిన వెంటనే నివేదించాలని ఆదేశించారు. ప్రజలు 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే తప్పనిసరిగా రసీదులు, డాక్యుమెంట్లతోనే ఉండాలని స్పష్టం చేశారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టబోయే గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన భద్రతా బందోబస్తు ఇప్పటికే సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకునేలా పోలీసు విభాగం సన్నద్ధమైందన్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ కలిసి ఎఫ్ఎస్‌టీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, డీపీఓ రమేష్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల సభ్యులు పాల్గొన్నారు.



## రైతుల ఖాతాలలో
# ధాన్యం నగదు జమ
### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)** జిల్లాలో 2025-26 సీజన్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించిన రైతుల వివరాలు ఆన్ లైన్ చేసిన వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గురువారం జిల్లాలోని ఇటిక్యాలలో మెప్మా ఆధ్వర్యంలో గుల్లకోటలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

- ఎన్నికల నియమాళికి లోబడి వ్యవహరించాలి
- ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలి
- ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఉండాలి..
- మంచిర్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**లక్షెట్టిపేట, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని గుల్లకోట, మిట్టపల్లి, సూరారం గ్రామాలకు గుల్లకోట గ్రామపంచాయతీ, పోతపల్లి, అంకతిపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలకు పోతపల్లి గ్రామపంచాయతీ, చందారం, హనుమంతుపల్లి, రంగపేట గ్రామాలకు చందారం గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం ఇటిక్యాల గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన పోస్ట్ మార్టం గది నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్
# ఆర్గనైజింగ్ కమిషనర్‌గా ప్రశాంత్

**జన్నారం, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన రాచకొండ ప్రశాంత్‌ను నిర్మల్ జిల్లా ది స్కౌట్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్‌గా రాచకొండ ప్రశాంత్‌ను నియమిస్తూ తెలంగాణ స్టేట్ ది స్కౌట్ అండ్ గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ అశోక్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జన్నారం మండల వాసి నిర్మల్ జిల్లాకు ఎస్‌జీఓ కమిషనర్‌గా నియమించడం పట్ల ఈ సందర్భంగా రాచకొండ ప్రశాంత్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.



# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి





## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న ఏర్పాట్లపై రాజకీయ పార్టీలతో సమన్వయం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ప్రజాస్వామ్య పండుగలా జరిగే ఈ ఎన్నికలను విజయవంతం చేయడం అందరి బాధ్యతగా కలెక్టర్ పేర్కొన్నారు. నేటి ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, పంచాయతీ ఎన్నికలు మొత్తం మూడు దశల్లో 20 మండలాల్లో జరగనున్నాయని తెలిపారు. ఎంసీసీ అమలు కోసం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అనుమతుల మంజూరు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఎంసిసి ఉల్లంఘనపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, మద్యం పంపిణీ, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా వ్యవస్థ బలోపేతం, గ్రామ స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసేందుకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. నామినేషన్ల నుంచి లెక్కింపువరకు ప్రతి దశలో పారదర్శక విధానాలు అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో సమస్యలు తలెత్తకుండా ముందుగానే చర్యలు చేపట్టాలని పార్టీ నాయకులూ సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ విలువను కాపాడే బాధ్యత అందరిపైనా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిపాలన, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేస్తే పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తవుతాయని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తి సంసిద్ధంగా ఉందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం ఆదిలాబాద్ ఎఆర్ హెడ్ క్వార్టర్‌లో సిబ్బందితో సమావేశం నిర్వహించి, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే లేదా సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, రాజేశ్వర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, డీపీఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



## ఎన్నికల ఫిర్యాదులపై తక్షణ స్పందన

### గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం

**నిర్మల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మూడు దశల్లో నిర్వహించబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రజలు తమను సంప్రదించవచ్చునని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అటవీ శాఖ వసతి గృహం నందు తాము అందుబాటులో ఉంటామని, ఎన్నికలపై ఫిర్యాదులను ఇవ్వాలనుకున్న వారు నేరుగా సంప్రదించి, ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు. లేదా 995 9284786 ఫోన్ నెంబర్ ద్వారానైనా ఫిర్యాదులపై సంప్రదించవ చ్చునని పేర్కొన్నారు. observergp-nirmal @ gmail.com మెయిల్ ఐడి ద్వారానైనా ఫిర్యాదులను వ్యక్తపరచవచ్చునని వివరించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఫిర్యాదులను నిర్భయంగా ఇవ్వవచ్చునని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

## చిన్నారులు.. పెద్ద మనస్సు



**నిర్మల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
వశిష్ఠ హైస్కూల్ ఆదర్శ్ నగర్ విద్యార్థులు శ్రీసాయి వృద్ధాశ్రమం, మంచిర్యాల వారికి తమవంతు సాయంగా విరాళాలు సేకరించి అందజేశారు. మొత్తం 18,860 రూపాయలు విరాల రూపంలో సేకరించారు. సందర్భంగా పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా సేవ దృక్పథంతో ముందుకురావడం గొప్పదని, ఈ వయస్సు నుండే వారిలో సేవ భావన నేర్పించిపడం ముఖ్యమని, అనాథ అని అనుకునే వాళ్ళకి ఈ విధంగా మన మందరం తోడున్నాం అని తెలపాలని కోరుతూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అధిక విరాళాలు సేకరించిన పిల్లలకు మెడల్స్ ప్రదానం చేశారు, వీరిలో మొదటి 5 స్థానాల్లో నిలిచిన విద్యార్థులు నౌమన్, శ్రవణ్, రక్షిత్, కేతన్ నాయక్, ఆర్యన్‌లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**నిర్మల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లాలో గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అధికారి జాదవ్ అంబాజీ తెలిపారు. ఉపకార వేతనం కోసం అభ్యర్థులు కులము ఆదాయం స్టడీ సర్టిఫికెట్ నివాసం బ్యాంక్ ఖాతా ఫోటోలతో ఆన్లైన్లో వచ్చే నెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నా రు. ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు అందించేలా ఉపాధ్యాయులు సహకరించాలన్నారు.

# బంగారం మెరుగు పేరుతో రూ.3లక్షల నగలు చోరీ

**ఆసిఫాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
బంగారం మెరుగు పేరుతో ఓ మహిళ నుంచి రూ. 3 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని గోలేటిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోలేటి గారమంలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన పెద్దల భీమక్క ఇంటికి గురువారం ఇద్దరు దుండగులు బంగారానికి మెరుగు పెడతామని వచ్చారు. ముందుగా ఇంట్లోని రాగి చెంబు మెరుగు పెట్టి ఇచ్చారు. తర్వాత ఆమెకు మాయమాటలు చెప్పి బంగారాన్ని సైతం మెరుపు పెడతామని..! ఉంటే ఇవ్వాలని నమ్మించి బంగారాన్ని ఓ గిన్నెలో వేడి నీళ్లు పోసి అందులో ఓ కెమికల్ వేశారు. బాధితురాలి ముందే బంగారు ఆభరణాలు గిన్నెలో వేసినట్లు చేసి.. 3 లక్షల విలువ చేసే బంగారంతో దుండగులు ఉడాయించారు. కాసేపటి తర్వాత



భీమక్క గిన్నెలో బంగారు ఆభరణాలు చూడగా కనిపించలేదు. దీంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. జిల్లా ఇతర దొంగతనం జరగడం ఇది రెండోసారి..గత సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ బంక్ ఏరియా నివాసం ఉంటున్న సంధ్య శ్రీవాత్సవ్ ఇంట్లో సైతం ఇదే తరహాలో దుండగులు రెండున్నర తులాల బంగారాన్ని దొంగిలించారు.

# బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకోవాలి



**కాసిపేట, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా కృషి చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ కాసిపేట మేజర్ పంచాయతీ అధ్యక్షులు అగ్గి సత్తయ్య పిలుపు నిచ్చారు. గురువారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలోని కాసిపేట మేజర్ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా ఉండి సర్పంచ్, వార్డు సభ్యుల పోటికి గుర్తింపు గల అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా అగ్గి సత్తయ్య మాట్లాడుతూ పార్టీ ఎవరికి మద్దతు తెలిపినా అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ మోటూరి వేణు, కుమ్మరి రాజేశం, కరీం, రమేష్, సత్రవేణి మల్లేష్, రేణుక, జమున, ఉస్కమల్ల గోపాల్, కేశవులు, శేఖర్, సుధాకర్, అక్కెపల్లి శ్రీను, పానగంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

**నిర్మల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు వ్యయ పరిశీలకులుగా (ఎక్స్పెండ్ టీచర్ అబ్జర్వర్) నియమించబడ్డ సయ్యద్ సలావుద్దీన్, గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకం గా కలిశారు. అనంతరం ఇరువురు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై చర్చించారు.

## విద్యారంగ సమస్యలపై పోరాటం

**నిర్మల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
విద్యారంగ సమస్యలపై పిడిఎస్యు నిరంతర పోరాటం చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పిడిఎస్యు జిల్లా మహాసభలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన కార్యదర్శి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాశ విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులు ఉపకార వేతనం కోసం పోరాటం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యా విద్యా హక్కు చట్టాన్ని కొన్ని సంస్థలు ఉల్లంఘించిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో వెంకటేష్ మహేందర్ రాజన్న కిరణ్ పాల్గొన్నారు.





# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- నామినేషన్ల స్వీకరణలో లోటుపాట్లు ఉండొద్దు
- నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలి
- ఎన్నికల విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి
- నామినేషన్లు టీ పోల్‌లో అప్‌లోడ్ చేయాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. పోలింగ్ బూతులు, సిబ్బంది నియామకం, భద్రతా చర్యలు, బ్యాలెట్ పత్రాలు, ఇతర పోలింగ్ సామగ్రి పంపిణీ వరకు ప్రతి అంశం మండలవారీగా సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు, సిబ్బందికి ఇప్పటికే స్పష్టమైన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించేందుకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసు శాఖతో సమన్వయం పెంచి సమగ్ర భద్రతా చర్యలు చేపట్టామని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ఎలాంటి ఉల్లంఘనలు గమనించినా వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారాలకు తప్పనిసరిగా ఎంసిఎంసి అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని 166 గ్రామ పంచాయతీలకు సంబంధించిన మొదటి విడత ఎన్నికల కోసం 1408 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 20 శాతం రిజర్వులతో కలిపి మొత్తం 1478 మంది పీఓలు, 1729 మంది ఏపీఓలను నియమించినట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 4,49,981 మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 2,19,652, మహిళలు 2,30,313, ఇతరులు 16 మంది ఉన్నారని వివరించారు. ఎన్నికల సమయంలో ఎఫ్‌ఎస్‌టీలూ, ఎస్‌ఎస్‌టీలూ నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాయని చెప్పారు. ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రవేశ పెట్టబోయే గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, నామినేషన్ల స్వీకరణలో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, డీపీఓ రమేష్, డీపీఆర్వో విష్ణువర్ధన్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన నిర్మల్ జిల్లా కలెక్టర్

## నామినేషన్ల ప్రక్రియ సాఫీగా పూర్తి చేయాలి



**ఖానాపూర్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ మొత్తం సాఫీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని అన్నారు. నామినేషన్ల దాఖలుకు అవసరమయ్యే పత్రాలు, వివరాలను వారికి వివరించాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ నేటి నుంచి ఈ నెల 29వ తేదీ వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి, సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించాలని వివరించారు. అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి నిర్దేశించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ తనిఖీలో తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఎంపీఓ రత్నాకర్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.




# బ్యాంకర్లు రుణ లక్ష్యం సాధించాలి

## కుమ్రంభీం ఆసిబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

బ్యాంకర్లు 2025-26 వార్షిక సంవత్సరం రుణ లక్ష్య సాధనలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట భవన సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన వార్షిక సంవత్సరం రెండో త్రైమాసిక సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్‌డీఎం శ్రీనివాస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రితీష్‌కుమార్ గుప్తా, నాబార్డు డీడీఎం వీరభద్రుడు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావులతో కలిసి హాజరై బ్యాంకుల వారీగా రుణాలు, బ్యాంకు లింకేజీ, వ్యవసాయ ఆధారిత రుణాలు, పంట రుణాలు, గృహ నిర్మాణ రుణాలు, విద్యా రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు నిర్దేశిత రుణ లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ముద్ర రుణాలు, ఆధార్ అనుసంధానం, బాయంకు లికేంజీలు, ఎస్‌సీ రుణాలు, ట్రైకార్ రుణ లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. వ్యవసాయా అధారిత యంత్రాలు, సోలార పెన్సింగ్ లాంటి వాటిపై రైతులకు రుణాలు అందించి ప్రోత్సహించాలని, గృహ నిర్మాణాల రుణాల పురోగతిని సాధించానలి, స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణ మంజూరు చేసి ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. డపీఎంలు, ఏపీఎంలు, బ్యాంకు అధికారులను సంప్రదించి రుణ లక్ష్యాలు పూర్తి స్థాయిలో సాధించేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, మెప్మా పీడీ మోతిరాం, సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు, బ్యాంకు మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన
# జిల్లా వ్యవసాయ అధికారి

**బోథ్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

సోనాల మండలంలోని పలు గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి గురువారం పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ పంట పూర్తి అయిన తర్వాత పంట అవశేషాలను కాల్చకూడదు అని రైతులకు వివరించామని దీని వలన భూమిలో ఉన్న సూక్ష్మజీవులు చనిపోతాయని మరియు వాతావరణ కాలుష్యం పెరుగుతుందని భూమిలో సేంద్రియ కర్బనం వంటి పోషకాలు నశిస్తాయని రైతులకు అవగాహన కల్పించామన్నారు. అలాగే పంట నూర్పిడి అయిన తర్వాత పంట అవశేషాలను భూమిలో కలియ దున్నడం వలన భూమిలో సూక్ష్మ జీవులు, సేంద్రియ కర్బనం వంటివి అందుబాటులోకి వస్తాయన్నారు.

# విద్యార్థులకు ఆటల పోటీలు

## బహుమతులు ప్రదానం



**బెల్లంపల్లి, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

ఎల్టా మండల స్థాయి పోటీలు తాండూరు జడ్పీహెచ్‌ఎస్ లో బుధవారం నిర్వహించారు. ఆటల పోటీల్లో భాగంగా ఉపన్యాస, వ్రాతపూర్వక పోటీలు నిర్వహించారు. దీనిలో సీనియర్ విభాగం రాత పరీక్ష మొదటి స్థానంలో తాండూరు విద్యార్థిని తేజస్వి రెండవ స్థానం, రేచిని పాఠశాలలోని అశ్వర్ధ అనే విద్యార్థికి ఉపన్యాస పోటీలో మొదటి బహుమతి, తాండూరు జడ్పీ హెచ్‌ఎస్ తేజస్విని రెండవ బహుమతి, ఫర్హాన్ జూనియర్ విభాగం నుండి జడ్.పి.హెచ్.ఎస్ రేచిని నుండి అమూల్య అనే విద్యార్థికి ఉపన్యాస పోటీలో రాత పరీక్షలో మొదటి, రెండవ స్థానంలో నిలిచారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థులు మొదటి, ద్వితీయ బహుమతులు సాధించారు. వచ్చే నెలలో మంచిర్యాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో విజేతలు పాల్గొంటారు. గెలిచిన విద్యార్థులను తాండూరు జడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అభినంధించారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు అశోక్ జడ్.పి.హెచ్.ఎస్ రేచిని పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవిబాబు, సంతోష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ప్రారంభం

**ఆసిఫాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మీడియా సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూంలో మీడియా సెంటర్‌ను గ్రామ పంచాయతీ ఎన్నికల సాదారణ పరిశీలకులు వి శ్రీనివాస్, వ్యయ పరిశీలకులు స్వప్న,,అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతలుగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. తొలి విడతలో ఐదు మండలాలు 27 కేంద్రాలలో నామినేషన్ స్వీకరించనున్నామని చెప్పారు. జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు 2,874 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని అన్నారు. మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీల ద్వారా ప్రతికలలో, టీవీలలో వచ్చే చెల్లింపు వార్తలు, వార్త కథనాలు, ప్రకటనలపై, సోషల్ మీడియా ప్రచారంపై నిఘా ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థలలో సమాచారం కోసం కంట్రోల్ రూం హెల్ప్ లైన నంబర్ 8500844365ని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, డీపీఆర్‌వో సంపత్‌కుమార్, డీపీవో భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణపాల్గొన్నారు.



## అంగన్వాడీల రాష్ట్ర కమిటీ ఎన్నిక

**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిలాబాద్‌లో 26, 27 తేదీల్లో జరిగిన ఆ సంఘం ఐదో రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీని ఎన్నుకుని వివరాలను వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా కె.సునీత (రెండోసారి), ప్రధాన కార్యదర్శిగా పి.జయలక్ష్మి (రెండోసారి), కోశాధికారిగా పి.మంగ, కార్య నిర్వాహక అధ్యక్షురాలిగా ఎం.పద్మశ్రీ, ఉపాధ్యక్షురాలిగా ఇ.వెంకటమ్మ, బి.స్వప్న, ఇ.ఏమెలమ్మ. ఏ.రజిత, ఆర్. త్రివేణి, జి.జ్యోతి, డి.సునీత (హెల్పర్), కే.సమ్మక్క, ఎస్.బాబాయి, రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా బి.లలిత, జి.పద్మ, పి.రమ్య, పి.స్వర్ణ, జి.శారద, జి.కవిత, పి.నాగమణి, టి.పార్వతి, బి.శోభ, మరో ఇద్దరు కో–ఆప్షన్ అధికారులుగా ఎన్నుకున్నారు.

### ప్రశాంత వాతావరణంలో
## ఎన్నికలు నిర్వహించాలి

**ముథోల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

కుంటాల ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే విధంగా అధికారులు సన్నద్ధం కావాలని కోరుతూ గురువారం వివిధ శాఖ అధికారులతో సమీ క్ష సమావేశాన్ని తాసిల్దార్ ఆడే కమల్ సింగ్ ఎంపీడీవో వనజ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చూడాలని పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం తో పాటు మరుగుదొడ్ల నివారణ విద్యుత్తు పరికరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్టతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 30 నుండి నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో పలు సూచనలు ఇచ్చారు, అధికారులు ఎన్నికల నిర్వహణ ప్రక్రియను వివరించారు. అదేవిధంగా నామినేషన్ల స్వీకరణపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, సర్వేయలెన్స్ బృందాలు, ఎంసీఎంసీ, ఎంసీసీ, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, అధికారులను నియమించినట్టు తెలిపారు. ప్రజలను ప్రలోభపెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా అంశాలపై నిఘా పటిష్టం చేసినట్లు పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై సమాచారం ఇవ్వడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# కాలభైరవ స్వామి జయంతి వేడుకలకు ఏర్పాట్లు

**రెబ్బెన,నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలోని శ్రీకనక దుర్గాదేవి, స్వయంభూ శ్రీ మహంకాళి ఆలయంలో ఈ నెల 28న కాలభైరవ స్వామి జయంతిని (మహా కాలాష్టమి) వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర భారతదేశ ప్రాంతాల్లో ఎక్కువగా కాలభైరవ ఆలయాలు ఉంటాయి. తెలంగాణలో ఇలాంటి దేవాలయాలు చాలా అరుదు. స్వామిని దర్శించుకుని కోరుకుంటే అనుకున్నది తప్పక నెరవేరుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకే ఏటా జయంతి సందర్భంగా జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. కాలభైరవ స్వామికి మద్యం, మాంసం అంటే ఎంతో ప్రీతి. ఆయన కాలానికి అధిపతి అని, జయంతి నాడు భక్తులు మద్యం, మాంసాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. శ్రీ కనకదుర్గాదేవి, స్వయంభూ మహంకాళి ప్రధాన అర్చకుడు దేవర వినోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగుతాయి. కాలభైరవుడి జననానికి సంబంధించి శివపురాణంలో విశిష్టగాథ ఉంది. 'బ్రహ్మదేవుడికి శివుడికి మధ్య వివాదం జరిగింది. బ్రహ్మదేవుడు తన అయిదో శిరస్సుతో శివుడిని తూలనాడటంతో శివుడు కోపంలోని హూంకారం నుంచి భయంకరమైన రూపం ఆవిర్భవించింది. మహోన్నత కాయంతో మూడు నేత్రాలతో త్రిశూలం, గద, డమరుకం వంటి వాటిని ధరించిన ఆ భయంకర రూపమే కాలభైరవుడు. అయితే తన జననానికి కారణం చెప్పమని శివుడిని కోరగా.. బ్రహ్మదేవుడి అయిదో శిరస్సు ఖండించమని చెపుతాడట. ఆజ్ఞమేరకు శిరస్సు ఖండించగా బ్రహ్మదేవుడి గర్వం తగ్గిపోతుందట. కాశీలో ముందుగా కాలభైరవుడిని దర్శించే ఆచారంతోపాటు కాశీ సంతర్పణం కంటే ముందుగా కాలభైరవ సంతర్పణే చేయడం ఆ స్వామి వారి మహత్యమని.. ఆలయ అర్చకుడు వివరించారు. జయంతికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా



ఏర్పాట్లు చేశామని, అన్నప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు.

# విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి

**జన్నారం, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు తెలంగాణ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మరియు ఎస్సీఈ ఆర్టీ తెలంగాణ సహకారంతో మండల స్థాయి ఆంగ్ల భాష ప్రతిభ పరీక్షలను నిర్వహించారు. ఉపన్యాస పోటీలలో సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి కలమడుగు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన ఆంజనేయ ప్రసాద్, ద్వితీయ బహుమతి బాదం పెల్లి పాఠశాలకు చెందిన అవంతిక జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి కిష్టాపూర్ పాఠశాల చెందిన అనుశ్రీ,ద్వితీయ బహుమతి తపాలాపూర్ పాఠశాలకు చెందిన శ్రీనిధి, సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి కిష్టాపూర్ పాఠశాలకు చెందిన అనన్య ద్వితీయ బహుమతి కలమడుగు పాఠశాలకు చెందిన జస్వంత్ జూనియర్స్ విభాగంలో కిష్టాపూర్ పాఠశాలకు చెందిన హర్షిని ద్వితీయ బహుమతి బాదం పెల్లి పాఠశాలకు చెందిన సత్యప్రసాద్ లు మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా ఈఎల్‌టిఏ కన్వీనర్ ప్రకాష్ బాణావథ్ మాట్లాడుతూ చాలా




ప్రాధాన్యత ఉందని, ఆంగ్లభాషపై పట్టు సాధించగలిగితే అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఈ పోటీ ప్రపంచంలో తట్టుకోవడానికి ఆంగ్ల భాష ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులులు కట్ట రాజమౌళి, అజయ్,స్వర్ణలత, సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముఖ కమలాకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అందుబాటులోకి
## ఎక్స్‌రే ఆధునిక యంత్రం

**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ జిల్లా క్షయ నియంత్రణ మొబైల్ హ్యాండ్ ఎక్స్‌రే ఆధునిక యంత్రం అందుబాటులోకి వచ్చింది. రూ. 25 లక్షల వ్యయంతో ఈ యంత్రాన్ని ప్రభుత్వం జిల్లాకు సరఫరా చేసింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో క్షయ నిర్ధరణ పరీక్షలు చేయటం మరింత తేలికగా మారింది. ఈ యంత్రాన్ని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, క్షయ నియంత్రణ జిల్లా అధికారిణి సుమలత గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో రిమ్స్ ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ నరేందర్ బండారి, డాక్టర్ దీపక్ పుష్కర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల పరిశీలనకు ప్రత్యేకాధికారులు

**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో జరుగనున్న పంచాయితీ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకన్న, వ్యయ పరిశీలకులు విజయ గురువారం కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు పూల మొక్కను అందజేసి, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది శిక్షణ, ఓటర్ల సౌకర్యాలు, నిబంధనల అమలు, వెబ్‌కాస్టింగ్, వ్యయ పరిమితులపై పరిశీలకులు కలెక్టర్‌తో చర్చించారు. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను వారు సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పంచాయతి అధికారి రమేష్, డివైఎస్ఓ శ్రీనివాస్, డిఎల్పీవో ఫణిందర్ తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు రహిత పాఠశాలల గుర్తింపు

**ఇచ్చోడ, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మండలం కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ, జ్యోతిబాపులే రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను పొగాకు రహిత పాఠశాలగా గుర్తించడం జరిగిందని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సైకాలజిస్ట్ శ్రీకాంత్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు నిర్వహించిన పొగాకు రహిత యువతకై ప్రచారం 3.0లో భాగంగా గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధూమపానం, పొగాకు ఉత్పత్తులు వాడకం మూలంగా కేన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నేరమన్నారు. కోట్పా చట్టం ప్రకారం మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం మరియు కొనిపించడం నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పొగాకు నియంత్రణ విభాగం సోషల్



వర్కర్ చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### చోరీ కేసులో
## 8 నెలల జైలు

**మంచిర్యాల, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

చోరీ కేసులో నిందితుడికి ఎనిమిది నెలల సాధారణ జైలుశిక్ష, రూ. 100 జరిమానా విధిస్తూ మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జి కె. నిరోషా గురువారం తీర్పు ఇచ్చారు. గత ఏప్రిల్ 27న రాత్రి స్థానిక కాలేజీ రోడ్ లోని మన టిఫిన్ సెంటర్ తాళం పగులగొట్టి నిందితుడు రూ.20 వేలు చోరీ చేశాడు. పోలీసులు నిందితుడిని కోర్టులో హాజరు పరచగా శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

## విద్యుత్ షాక్‌తో బీఆర్ఎస్ కార్యకర్త మృతి

**నార్నూర్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**



విద్యుత్ షాక్‌తో ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలం మాహదాపూర్ గ్రామంలో యువకుడు మృతి చెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. హన్మంత్ రావ్ కాంబ్లే అనే యువకుడు గురువారం ఉదయం బట్టలకు ఐరన్ చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. హన్మంత్ రావ్ బీఆర్ఎస్ లో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు సేవలు అందించేవాడని వివరించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు ఘటనస్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నామని నార్నూర్ పోలీసులు తెలిపారు.

## 8 గంటల పనిదినం వెనక
# కష్టం చెప్పిన కీర్తి

ఈరోజుల్లో 8గంటల పనిదినం గురించి దేశవ్యాప్తంగా అన్ని సినీపరిశ్రమల్లో విస్తృతంగా చర్చ సాగుతోంది. దీపిక పదుకొనే కేవలం 8గం.ల పని దినం కారణంగా రెండు పెద్ద అవకాశాల్ని కోల్పోవడంతో ఈ చర్చకు మరికాస్త ప్రాధాన్యత పెరిగింది. అయితే ఎనిమిది గంటల పనిదినం లేదా 96 జాబ్ గురించి నటి కీర్తి సురేష్ ని ప్రశ్నిస్తే, తను ఇచ్చిన జవాబు నిజంగా ఆశ్చర్యపరుస్తోంది.నిజానికి తాను 24గంటల షిఫ్ట్ పని చేస్తానని కీర్తి సురేష్ అన్నారు. 96 షిఫ్ట్... 99 షిఫ్ట్.. 92 షిఫ్ట్ కూడా తనకు అలవాటు అని తెలిపారు. నిజానికి నేను `మహానటి` షూటింగ్ చేసేప్పుడు ఒకేసారి ఐదు సినిమాలకు పని చేసాను. అజ్ఞాతవాసి, సామి 2, సర్కార్, పందెంకోడి 2 (సందకోడి2), వీటితో పాటు మహానటి సినిమా చేసాను.చాలామందికి ఎనిమిది గంటల పని దినం అంటే అర్థం కావడం లేదు. దీని గురించి తెలుసుకోవాల్సింది చాలా ఉంది. వాస్తవానికి 9కి మేకప్ తో ఆర్టిస్టు రెడీ అవ్వాలంటే 7గంటలకే సెట్లో ఉండాలి. ఆర్టిస్టు 6 గంటలకు బయల్దేరితేనే సెట్ కి రాగలడు. అలా రావాలంటే, 5 గంటలకు నిద్ర లేచి రెడీ అవ్వాలి. 6 గంటలకు ప్యాకప్ చెబితే, మేకప్ రిమూవ్ చేసి ప్రయాణించి ఇంటికి వెళ్లడానికి అదనంగా మరో గంట పడుతుంది. 96 పని అంటే ఇంత ఉంటుంది.. అని కీర్తి డీటెయిలింగ్ ఇచ్చారు. ఇది కేవలం ఆర్టిస్టు వరకే, టెక్నీషియన్లు, లైట్ మెన్లు వీరంతా ఆర్టిస్టులు సెట్ కి రాకముందే అక్కడ ఉండాలి. ఆర్టిస్టులు వెళ్లిపోయిన తర్వాత సెటప్ మొత్తం సర్ధుకోవడానికి చాలా సమయం పడుతుంది. అంటే వాళ్లు ఎంత అదనపు సమయం పని చేయాలో, ఎంతగా వేచి చూడాలో ఆలోచించండి! అని కీర్తి సురేష్ సినిమా కష్టాల గురించి మాట్లాడారు. `మహానటి` చిత్రీకరణ సమయంలో మరో నాలుగు సినిమాలతో తాను 24 బై 7 కాల్షీట్లను మ్యానేజ్ చేసానని తెలిపారు. సహజంగా మనిషికి 8గంటల నిద్ర అవసరం. కానీ మాకు అంత నిద్ర ఎక్కడ కుదురుతుంది. 5గంటలు నిదురపోవడం కూడా గగనం. సాయంత్రం 8గం.లకు ఇంటికి చేరితే ఆ తర్వాత ఒక గంట వర్కవుట్ల కోసం, అర్ధగంట షవర్ కింద సరిపోతుంది.11 11.30 పీఎం మధ్య నిదురపోతే మళ్లీ 5గంటలకే నిద్ర లేవాలి అని ఆర్టిస్టు రోజువారీ సైకిల్ గురించి కీర్తి వర్ణించిన తీరు నిజంగా కళాకారుల కష్టానికి అద్దం పట్టింది. తెలుగు తమిళంలో 96 పని చేస్తారు కానీ, మలయాళం, హిందీలో 12గంటలు వర్క్ షెడ్యూల్ ఉంటుందని కూడా కీర్తి వెల్లడించారు. `రివాల్వర్ రీటా` విడుదల ప్రచారంలో బిజీగా ఉన్న కీర్తి ఈ విషయాలన్నిటినీ చెప్పారు. కీర్తి నటించిన రివాల్వర్ రీటా ఈనెల 28న విడుదల కానుంది.



# ధనుష్‌తో అమరన్ రిపీట్..



గత ఏడాది కోలీవుడ్ నుంచి వచ్చిన 'అమరన్' సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన అమరన్ సినిమాను కమల్ హాసన్ నిర్మించాడు. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించాడు. ఒక బయోపిక్ ను అది కూడా ఒక ఆర్మీ ఆఫీసర్ బయోపిక్ ను ఇంత చక్కగా, కమర్షియల్ ఎలిమెంట్స్ మరీ ఎక్కువ కాకుండా నేచురల్‌గా తీశాడు అంటూ దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. కేవలం తమిళ్, తెలుగు భాషల్లోనూ కాకుండా అమరన్ సినిమా అన్ని భాషల్లోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు రాజ్ కుమార్ పెరియ సామి కి వరుస ఆఫర్లు వచ్చినట్లు తమిళ మీడియాలో కథనాలు వచ్చాయి. కానీ ఆయన మాత్రం ఆచితూచి తన తదుపరి సినిమా విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.2017లో రంగూన్ సినిమాను తీసిన రాజ్ కుమార్ పెరియసామి దాదాపు ఏడు ఏళ్ల గ్యాప్ తర్వాత 'అమరన్' సినిమాతో వచ్చాడు. తదుపరి సినిమా వెంటనే ఉంటుందని అనుకున్నప్పటికి ఆలస్యం అయింది. అమరన్ సినిమా వచ్చి ఏడాది దాటింది. అయినా ఇప్పటి వరకు ఈ దర్శకుడు కొత్త సినిమాను ప్రకటించలేదు. ఎట్టకేలకు ఈయనకు ధనుష్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిందనే వార్తలు వస్తున్నాయి. ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఒక సినిమాకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయి పల్లవిని ఎంపిక చేశారని తెలుస్తోంది. అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్ పెరియసామి, సాయి పల్లవి కలిసి వర్క్ చేసిన విషయం తెల్సిందే. అందుకే వీరిద్దరిది హిట్ పెయిర్‌గా ఇప్పటికే మంచి పేరు దక్కిన విషయం తెల్సిందే.అమరన్ సినిమా హిట్ నేపథ్యంలో ఆ కాంబో రిపీట్ కాబోతున్న నేపథ్యంలో సహజంగానే అంచనాలు భారీగా ఉంటాయి. పైగా అమరన్ కాంబోతో హీరో ధనుష్ కలిస్తే మరింత గొప్పగా సినిమా ఉంటుంది అనేది సినీ విశ్లేషకుల అభిప్రాయం. విభిన్న చిత్రాలను తీస్తున్న దర్శకుడు రాజ్ కుమార్ మరోసారి ధనుష్ కోసం ఏకంగా ఏడాది పాటు వెయిట్ చేసి మరీ ఒక మంచి కథను రెడీ చేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే సినిమాను అధికారికంగా ప్రకటించి, వచ్చే ఏడాది ఆరంభంలోనే షూటింగ్ ప్రారంభించే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా కోలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ధనుష్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సినిమా కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు లేకపోలేదు అని ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఒక వైపు అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్, సాయి పల్లవి కలిసి వర్క్ చేయగా, మరో వైపు మారి 2 సినిమా కోసం ధనుష్ తో కలిసి సాయి పల్లవి వర్క్ చేసిన విషయం తెల్సిందే. మారి 2 సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ఆ సినిమాలోని రౌడీ బేబీ పాట ఏ స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకుందో తెలిసిందే. 2018లో వచ్చిన ఆ సినిమాలోని పాట ఇప్పటికీ యూట్యూబ్‌తో పాటు అన్ని చోట్ల మారుమ్రోగుతూనే ఉంది. ఆ పాటలో సాయి పల్లవి డాన్స్, ధనుష్ లుక్, అన్ని కూడా భలే సెట్ కావడంతో పాట సూపర్ హిట్ అయింది.

# జైలర్ 2 లో విజయ్ సేతుపతి



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'జైలర్ 2' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు భారీగా క్రియేట్ అయ్యాయి.ఇక ఈ సినిమాలో పలువురు స్టార్స్ కేమియో పాత్రల్లో నటిస్తారని చిత్ర యూనిట్ గతంలోనె వెల్లడించింది. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కూడా నటిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గోవాలో సేతుపతి సీన్లను చిత్రీకరిస్తున్నారని కోలీవుడ్ వర్గాల టాక్.అయితే, ఈ సినిమాలో విజయ్ సేతుపతి నిజంగానే నటిస్తున్నాడా అనే విషయంపై అఫీషియల్ క్లారిటీ రావాల్సి ఉంది. ఇక గతంలో రజనీకాంత్-విజయ్ సేతుపతి గతంలో కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్‌లో 'పెట్టా' చిత్రంలో కలిసి నటించారు.



# సంక్రాంతికి ఆ సినిమా డౌటేనా..?

2026 పొంగల్ కి చాలా సినిమాలు రిలీజ్ ప్లాన్ చేసుకున్నాయి. స్టార్ సినిమాలతో పాటు మీడియం రేంజ్ హీరోలు, యువ హీరోల సినిమాకు ఈ ఫైట్ కి రెడీ అవుతున్నాయి. అల్రెడీ సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ తో పాటు రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ లాక్ చేశారు. ఆ సినిమాతో పాటు మాస్ మహారాజ్ రవితేజ ఫ్యామిలీ ఎంటర్టైనర్ భర్త మహాశయులకు విజ్ఞప్తి కూడా రిలీజ్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాలతో పాటు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు కూడా రిలీజ్ అవుతుంది.ఐతే ఇదే లైన్ లో శర్వానంద్ నారి నారి నడుమ మురారి సినిమా రిలీజ్ కూడా సంక్రాంతికే అనౌన్స్ చేశారు. ఏకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో అనీల్ సుంకర ఈ సినిమా నిర్మిస్తున్నారు. సామజవరగమన తర్వాత రామ్ అబ్బరాజు ఈ మూవీ డైరెక్ట్ చేశారు. ఐతే ఈ సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నట్టు పోస్టర్స్ వదిలారు. కానీ చూస్తుంటే ఇది సంక్రాంతి రేసు నుంచి తప్పకునేలా ఉంది. ఎందుకంటే పొంగల్ ఫైట్ ఈసారి భారీగా ఉండబోతుంది.ఐతే ఇదే లైన్ లో శర్వానంద్ నారి నారి నడుమ మురారి సినిమా రిలీజ్ కూడా సంక్రాంతికే అనౌన్స్ చేశారు. ఏకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో అనీల్ సుంకర ఈ సినిమా నిర్మిస్తున్నారు. సామజవరగమన తర్వాత రామ్ అబ్బరాజు ఈ మూవీ డైరెక్ట్ చేశారు. ఐతే ఈ సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నట్టు పోస్టర్స్ వదిలారు. కానీ చూస్తుంటే ఇది సంక్రాంతి రేసు నుంచి తప్పకునేలా ఉంది. ఎందుకంటే పొంగల్ ఫైట్ ఈసారి భారీగా ఉండబోతుంది.ఈ సినిమాలో శర్వానంద్ సరసన సాక్షి వైద్య, సంయుక్త మీనన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శర్వానంద్ చివరగా మనమే సినిమాతో వచ్చాడు. ఆ సినిమా రిజల్ట్ కూడా డిజప్పాయింట్ చేసింది. ఐతే బైకర్ తో మాత్రం కచ్చితంగా సక్సెస్ టార్గెట్ పెట్టుకున్నాడు శర్వానంద్. ఇండియన్ స్క్రీన్ మీద బైక్ రేస్ బ్యాక్ డ్రాప్ లో వచ్చిన సినిమాలు చాలా తక్కువ. అందుకే ఈ సినిమా ఎక్స్ పీరియన్స్ కచ్చితంగా ఆడియన్స్ ని థ్రిల్ అయ్యేలా చేస్తుందని అంటున్నారు.సో బైకర్ ఒక క్రేజీ అటెంప్ట్ కాగా శర్వానంద్ ఎంటర్టైనర్ యాంగిల్ లో నారి నారి నడుమ మురారి చేస్తున్నాడు. ఈ రెండు సినిమాలతో ఎలాగైనా హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్నాడు శర్వానంద్.తెలుగు ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ సినిమాలు అందిచాలని చూస్తున్న శర్వానంద్ కెరీర్ లో సక్సెస్ ల కన్నా ఫెయిల్యూర్స్ ఎక్కువ ఫేస్ చేశాడు. ఐతే మనమే తర్వాత ఈసారి గట్టి ఎఫర్ట్స్ తో బైకర్, నారి నారి నడుమ మురారి సినిమాలు చేస్తున్నాడు. బైకర్ ఒక ఎక్స్‌పెరిమెంట్ మూవీగా వస్తుంది.



# నాకున్న ఏకైక కోరిక ఇదే..

తన కుటుంబంలో వివాదాలు వస్తాయని ఎప్పుడూ అనుకోలేదని మంచు లక్ష్మి అన్నారు. సినిమా ప్రచారాల్లో కాకుండా విడిగా తనకు ఇంటర్వ్యూలు ఇవ్వడంపై ఆసక్తి ఉండదన్నారు. తాజాగా ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక తల్లిగా, సోదరిగా, కుమార్తెగా ఉన్నా, అన్ని బాధ్యతల్లోకెల్లా తల్లిగా తనకు 10కి 10 మార్కులు వేసుకుంటానన్నారు.ఇక మంచు కుటుంబంలో జరిగిన వివాదాల గురించి మంచు లక్ష్మి మాట్లాడారు. "దేవుడు నాకు కనిపించి ఒక వరం కోరుకోమంటే.. నా కుటుంబమంతా మళ్లీ కలిసిపోవాలని కోరుకుంటాను. గతంలో ఉన్నట్లు అందరూ కలిసిఉండాలని అడుగుతాను. అన్ని కుటుంబాల్లో గొడవలు ఉంటాయి. కానీ, ఎన్ని వివాదాలు వచ్చినా చివరకు అందరూ ఒక్కటవ్వాలి. భారతీయ కుటుంబాల్లో కొన్నిసార్లు గొడవలైతే.. జీవితాంతం కలవకూడదు అనుకుంటారు. కానీ, మనకు చివరకు మిగిలేది రక్తసంబంధీకులు మాత్రమే అని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఫ్యామిలీతో కలిసి ఉండటానికి ఎన్ని పోరాటాలైనా చేయాలి. అంతేకానీ, దూరాన్ని పెంచకూడదు". "నేను ముంబయిలో ఉంటాను. ఇక్కడి విషయాల గురించి తెలిసినా బాధ పడలేదని కొంతమంది వార్తలు రాశారు. నేనెంత బాధను అనుభవించానో నాకు మాత్రమే తెలుసు. ఆ వివాదం గురించి ఏం మాట్లాడలేదు కాబట్టి.. వారికి నచ్చినట్లు ఊహాగానాలు సృష్టించారు. నేను వాటి గురించి స్పందించాలని అనుకోలేదు. ఇది నా వ్యక్తిగత విషయం. ఇలాంటి వివాదాలు వస్తాయని ఎప్పుడూ అనుకోలేదు. అవన్నీ చూశాక షాక్ అయ్యాను. నా కుటుంబం గురించి నేను ఏమనుకుంటున్నానో ఆ వివాదాల వల్ల ఎంత బాధ పడ్డానో బయటవాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదని అనుకున్నాను" అని మంచు లక్ష్మి తెలిపారు.



# మొదలైన నామినేషన్ల పర్వం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల ■ సర్పంచ్, వార్డులకు నామినేషన్లు వేస్తున్న అభ్యర్థులు
■ ఆదిలాబాద్ జిల్లాలో తొలి రోజు సర్పంచ్‌కు 32 ■ ఆయా వార్డు స్థానాలకు 15 నామినేషన్లు
■ నిర్మల్ జిల్లాలో సర్పంచ్ 89, వార్డు సభ్యుల స్థానాలకు 26 ■ మంచిర్యాల జిల్లాలో సర్పంచ్ 25, వార్డు సభ్యుల స్థానాలకు 14 నామినేషన్లు
■ కుమ్రంభీం జిల్లాలో సర్పంచ్‌లకు 15, వార్డు స్థానాలకు 4 నామినేషన్లు ■ సెంటర్ల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు పోలీసులు
■ మంతనాలు జరుపుతున్న అభ్యర్థులు ■ ఈనెల 29న ముగియనున్న మొదటి విడత నామినేషన్ల స్వీకరణ

స్థానిక పోరులో తొలిఘట్టం మొదలైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమైంది. సర్పంచ్, వార్డు సభ్యులకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. తొలి నామినేషన్ల పర్వానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అన్ని కేంద్రాల్లో ఉదయం 10.30ల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరించారు. మొదటి రోజు నామినేషన్లు తక్కువగా వచ్చినా నేడు, రేపు ఎక్కువగా దాఖలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఎన్నికల అధికారులు సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారులు, కలెక్టర్లు పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ల స్వీకరణ సెంటర్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సెంటర్లవద్ద పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. సమస్యాత్మక గ్రామాల్లో నిఘా పెంచారు. మరో వైపు గ్రామాల్లో అభ్యర్థులు పార్టీల మద్దతు కోసం మంతనాలు జరుపుతున్నారు. ప్రధాన పార్టీల మద్దతుదారులు నామినేషన్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుటున్నారు. పోటీ ఎక్కువగా ఉన్నచోట ఆశావహులను ఆయా పార్టీల నేతలు బుజ్జగించే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా తొలిరోజు నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసింది.



ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీ మొదటి విడత నామినేషన్ ఘట్టం మొదలైంది. మొదటి విడత జరిగే గ్రామ పంచాయతీల్లో వార్డు, సర్పంచ్ ఎన్నికల కోసం అధికారులు నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో ప్రధాన పార్టీల నేతలతో పాటు స్వతంత్రులు కూడా పోటీకి సిద్ధమవుతున్నారు. గ్రామ స్థాయిలోనే తమ అనుచరులతో మంతనాలు జరుపుతూ నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. చివరి రెండు రోజుల్లోనే పూర్తిస్థాయిలో నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు.

**నామినేషన్ల స్వీకరణ..**

ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీల్లో వార్డు, సర్పంచ్ ఎన్నికల కోసం నామినేషన్ స్వీకరణ మొదలైంది. మొదటి విడత గ్రామాల్లో రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నామినేషన్లకు కావాల్సిన జాబితాను ప్రకటించడంతో పాటు ఓటరు జాబితాను కూడా పంచాయతీ కార్యాలయంలో ప్రకటించారు. గ్రామ పంచాయతీల వద్ద నామినేషన్లను స్వీకరించేందుకు భారీ బందోబస్తును ఏర్పాటు చేసి అభ్యర్థుల నుంచి తీసుకుంటున్నారు. మొదటి రోజు నామినేషన్ తక్కువగా వచ్చినా నేడు, రేపు ఎక్కువగా దాఖలు కానున్నాయి. మొదటి విడత గ్రామాలన్నింటిలో భారీ ఏర్పాట్లను చేయడంతో పాటు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని కేంద్రాల్లో ఉదయం 10.30ల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరించారు.

**కేంద్రాల వద్ద బందోబస్తు..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా తొలి రోజు గురువారం ఆదిలాబాద్ జిల్లాలో సర్పంచ్‌కు 32, ఆయా వార్డు స్థానాలకు 15 నామినేషన్లు వేశారు. అదే విధంగా నిర్మల్ జిల్లాలో సర్పంచ్ 89, వార్డు సభ్యుల స్థానాలకు 26, మంచిర్యాల జిల్లాలో సర్పంచ్ 25, వార్డు సభ్యుల స్థానాలకు 14 నామినేషన్లు దాఖలు చేయగా, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో సర్పంచ్‌లకు 15, వార్డు స్థానాలకు 4 నామినేషన్లు వేశారు. కాగా ఈనెల 29న మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ముగియనుంది. నామినేషన్ ప్రక్రియ ప్రారంభంకావడంతో అధికారులు భారీ ఏర్పాట్లను చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందే గుర్తించి పోలీసుల భారీ బందోబస్తు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా నోడల్ అధికారులను నియమించారు. నామినేషన్లు తీసుకునే చోట163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్‌ను అమల్లోకి తెచ్చారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకే అభ్యర్థుల వెంట వచ్చే వారిని అనుమతించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు సహాయకులను మాత్రమే రావడంతో పూర్తిస్థాయిలో బందోబస్తును ఏర్పాటు లోపలికి అనుమతిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు వాహనాల తనిఖీలను చేపడుతున్నారు. నగదుపైన, వస్తురవాణాపై నిఘా పెట్టారు. రౌడీషీటర్లను బైండోవర్ చేస్తున్నారు. సోషల్ మీడియాపై నిఘా పెట్టడంతో పాటు పెట్రోలింగ్‌ను పెంచారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో సమీక్షించి ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటు న్నారు.

**గ్రామాల్లో మొదలైన సందడి..**

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో గ్రామాల్లో సందడి మొదలైంది. వార్డులు, సర్పంచ్ కోసం ఎక్కువ మంది పోటీ పడుతుండగా నేతలు మంతనాలు సాగిస్తున్నారు. ఎక్కువ మంది మద్దతు కోసం ప్రయత్నం చేస్తున్నారు. గ్రామ స్థాయిలోనే ప్రధాన పార్టీల నేతలు పోటీ చేసేవారిని గుర్తించి నిలబెడుతున్నారు. ఎక్కువ మంది పోటీపడుతున్న చోట చర్చలు జరిపి ఒక్కరే తమ పార్టీ తరపున నిలబడే విధంగా ప్రోత్సహిస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు 22 నెలల తర్వాత రావడంతో ఈ దఫా యువతరం నేతలు ఎక్కువ మంది ముందుకొస్తున్నారు. రిజర్వేషన్లు అనుకూలించని చోట తమ కుటుంబ సభ్యులను రంగంలోకి దించుతున్నారు. ఒకే పార్టీ నుంచి ఎక్కువ మంది పోటీకి సిద్ధమైతే ఎంపీటీసీ ఎన్నికల్లో అవకాశం ఇస్తామని హామీలు ఇస్తున్నారు. మరికొంత మందికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని చెబుతున్నారు. కొంత మందికి పార్టీలో అవకాశం కల్పిస్తామని చెప్పి బుజ్జగిస్తున్నారు. మొదటి రోజు తక్కువగానే నామినేషన్లు పడినా నేడు, రేపు ఎక్కువగా నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు పరిధిలో కుల సర్టిఫికెట్లు, గ్రామ పంచాయతీ పన్ను ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ చెల్లింపు, ఆదాయం, కుటుంబ ఆస్తులు వంటి వివరాలను సిద్ధం చేసుకుంటూ నామినేషన్లు వేసేందుకు ఆశావహులు తగిన ఏర్పాట్లను చేసుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలకు నేడు, రేపు ఎక్కువగా నామినేషన్లు వేసే అవకాశం ఉండడంతో ఉమ్మడి జిల్లా అధికారులు భారీ ఏర్పాట్లను చేస్తున్నారు.

# నిర్మల్ జిల్లాలో సర్పంచ్ బోణీ

**జంట గ్రామాల నిర్ణయంతో ఏకగ్రీవంగా ఎన్నిక - వాస్తవాపూర్ ప్రజల మాటే.. మాట**

**మామడ, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

దట్టమైన అటవీ ప్రాంతం, ప్రకృతి అందాల నడుమ ఉన్న వాస్తవాపూర్ గ్రామం, దాని పక్కన మరో గ్రామం రాంపూర్ ఇక్కడి ప్రజల మాట అంటే మాటనే ఎవరు ఎన్ని చెప్పిన పట్టించుకోరు. గ్రామం అభివృద్ధి చెందాలని, తమ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో ఏకతాటిగా నిలుస్తారు. మండలంలో ఎన్నికల సందడి మొదలైంది కానీ ఈ గ్రామాల్లో ఎలాంటి సందడి లేదు.. వీరు ముందే మాట్లాడుకున్నారు. 2019 సంవత్సరంలో సర్పంచ్ ఎన్నికలు జరిగినప్పుడు వాస్తవపూర్ గ్రామానికి చెందిన వారిని సర్పంచ్‌గా చేశారు. మరల సర్పంచ్ ఎన్నికలు వస్తేరాంపూర్ గ్రామానికి చెందిన వారిని సర్పంచ్‌గా చేయాలని ముక్తకంఠముతో గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. దీంతో ఎన్నికల సందడి రానేవచ్చింది. గ్రామానికి జనరల్ మహిళ కేటాయించడంతో ముందు అనుకున్న విధంగా రాంపూర్ గ్రామానికి చెందిన భూమ్ బాయి సర్పంచ్‌గా, వాస్తవపూర్ గ్రామానికి చెందిన సంతోష్‌ను ఉప సర్పంచ్‌గా అదేవిధంగా 8 వార్డు సభ్యులుగా ఏకగ్రీవం చేశారు. గ్రామస్తులు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే లక్షల రూపాయలతో గ్రామ రూపురేఖలు మార్చవచ్చని గ్రామస్తుల అభిప్రాయం.

# రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం

**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

చలి పులి మళ్లీ పంజా విసురుతోంది. పల్లె, పట్నం తేడా లేకుండా రాష్ట్రాన్ని చలి వణికిస్తోంది. పలుచోట్ల రాత్రిళ్లు చలి మంటలు.. ఉదయం పూట పొగ మంచు దృశ్యాలే కనిపిస్తున్నాయి. ప్రధానంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగనున్నట్లు తాజాగా వాతావరణ శాఖ వెల్లడించింది. నవంబర్ 29, 30 తేదీల్లో విపరీతమైన శీతల గాలులు వీస్తాయని అంచనా వేసింది. 'డిట్‌వా' అనే తుఫాను కారణంగా డిసెంబర్ తొలి వారంలోనే పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కూడా కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. వర్షాలు కురిసినా.. చలి తీవ్రత మాత్రం తగ్గే పరిస్థితి లేనట్లు తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రజలు చలికి వణుకుతున్నారు. చలి ప్రభావం వల్ల చిన్నారులు, వృద్ధులు, వ్యాధులతో బాధ పడుతున్న వారు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ప్రయాణాలు మానుకుని మధ్యాహ్నం సమయంలోనే రాకపోకలు సాగించాలని పేర్కొంటున్నారు. ఏజెన్సీ ప్రాంతాల వారు వెచ్చని వాతావరణంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలితోపాటు ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ నిపుణులు సూచిస్తున్నారు.

# అదృశ్యమైన బాలిక.. బావిలో శవమై





- మూడు రోజుల క్రితం అదృశ్యం
- ఇంటికి సమీపంలోని బావిలో మృతదేహం
- చంపి పడేసినట్లు అనుమానాలు
- ఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ

**దండేపల్లి, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
అభం శుభం తెలియని అమాయకురాలు.. తల్లిదండ్రుల గారాల పట్టి.. ఆస్తి పాస్తులు లేకపోయినా.. ఇద్దరు పిల్లలతో ఆ దంపతులు ఉన్నంతలో సంతోషంగా ఉంటున్నారు. ఎవరితోనూ వారికి గొడవలు లేవు.. ఆస్తి తగాదాలూ లేవు. కానీ, మూడు రోజుల క్రితం వారి ఏడేళ్ల కూతురు అదృశ్యమైంది. ఆరుబయట ఆడుకుంటుందని తల్లిదండ్రులు భావించారు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. చివరకు పోలీసులను ఆశ్రయించారు. తమ కూతురు క్షేమంగా వస్తుందని భావించిన ఆ తల్లిదండ్రులకు గురువారం గుండెలు పగిలే సమాచారం అందింది. కనిపించకుండా పోయిన కూతురు బావిలో శవమైతేలింది. ఈ ఘటన దండేపల్లి మండలం నంబాల గ్రామంలో చోటు చేసుకుంది.
నంబాల గ్రామానికి చెందిన శనిగారపు శేఖర్– రజిత దంపతులు. వారికి కుమారుడు, కూతురు మహన్విత(7) సంతానం. శేఖర్ మేకల కాపరిగా పనిచేస్తున్నాడు. రజిత కూలీ పనులు చేస్తుంది. ఇద్దరూ తమ ఇద్దరి పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల24న మహన్విత ఆరుబయట ఆడుకుంటూ అదృశ్యమైంది. బాలిక మిస్సింగ్‌పై పోలీసులు విచారణ చేపట్టారు. ఆచూకీ కోసం గాలించారు. కూతురు తిరిగి వస్తుందని ఆ తల్లిదండ్రులు మూడు రోజులుగా ఎదురు చూస్తున్నారు.

**బావిలో శవమై..**
కానీ అదృశ్యమైన మహన్విత గురువారం నంబాల గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో శవమై తేలింది. విషయం తెలిసిన వెంటన గ్రామస్తులతో పాటు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు బారీగా తరలివచ్చారు. బాలిక మృతిపై బంధువులు, గ్రామస్తులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బాలికను ఎవరో చంపి బావిలో పడేసి ఉంటారని అనుమానిస్తున్నారు. ఘటన స్థలానికి మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు తహసీనొద్దీన్, సురేష్ పాటు పోలీస్ సిబ్బంది చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. క్లూస టీంతో ఘటన స్థలంలో కొన్ని ఆధారాలను సేకరించారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మహన్విత ప్రాణాలతో కనిపిస్తుందనుకుంటే బావిలో శవమై కనిపించడంతో, అక్కడికి వచ్చిన పలువురు కంటతడి పెట్టుకున్నారు.



## ఉరివేసుకుని యువకుడి మృతి

**సారంగాపూర్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
సారంగాపూర్ మండలంలోని మహబూబ్ ఘాట్ లొద్ది దర్గా సమీపంలో ఆదిలాబాద్ జిల్లా నేరడికొండ గ్రామానికి చెందిన అల్వే చరణ్ (25)అను యువకుడు గురువారం చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.మృతుడు గత కొన్ని రోజుల నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. నిన్న మధ్యాహ్నం నిర్మల్ వెళ్లి వస్తానని ఇంట్లో నుండి బయలుదేరి ఇంటికి రాలేదని మృతుడి అన్నయ్య సాయి కుమార్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

## దండేపల్లిలో 13నామినేషన్లు

**దండేపల్లి, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
తొలి విడత సర్పంచ్ ఎన్నికలకుగాను గురువారం దండేపల్లి మండలంలో 14 నామినేషన్స్ దాఖలైనట్లు ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు. సర్పంచ్ స్థానాలకు6, వార్డ్ మెంబర్స్ స్థానాలకు 6 నామినేషన్‌లు వచ్చాయని అయన తెలిపారు. నంబాలలో గోపతి పుష్పలత, నాగసముద్రంలో దేవ లక్ష్మణ్, మాకులపేటలో బోడ కుంట శంకరయ్య, తాళ్ళపేటలో ఎదుల బుచ్చయ్య, మేదరిపేటలో జ్యోతి, చింతపల్లిలో దివ్య, పాత మామిడిపెల్లిలో వైష్ణవి సర్పంచ్‌లుగా నామినేషన్‌లు దాఖాలు చేయగా, దండేపల్లిలో నాలుగు, చెల్కగూడెం, వెల్గనూరు, మెదరిపేటలో ఒక్కొక్కరి చొప్పున వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు.

## అంగన్ వాడీల కేంద్రాల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం



**ఆసిఫాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణ పనులను కాంట్రాక్టులు ఇష్టారాజ్యంగా నిర్వహించారు. దీంతో పదేళ్ల పాటు నిలవాల్సిన భవనాలు మధ్యలో శిధిలావస్థలోకి చేరి కుంగిపోతున్నాయి. తిర్యాణీ మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీతి అయోగ్ కార్యక్రమంలో ద్వారా మండలానికి 14 అంగన్ వాడీ కేంద్రాలు మంజూరు చేసింది. ఒక్కొక్క అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణానికి రూ.7లక్షల చొప్పున 97 లక్షల నిధులను కేటాయించింది. ఇందులో ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్ శాఖ వారు ఏడు చొప్పున నిర్మాణ పనులు చేపట్టారు. అయితే రాంబాయి గూడ పంచాయతీ రాజ్ శాఖ ద్వారా అంగన్ వాడీ నిర్మాణ పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టు పనులు నాసి రకంగా చేపట్టడంతో ప్రారంభానికి ముందు బిల్డింగ్ లోపలి భాగంలో రాడ్లు బయటకు తేలగా స్లాబ్ పై భాగంలో పెద్ద రంధ్రం ఏర్పడింది. దీంతో గ్రామస్తులు తమ పిల్లలకు భద్రత పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నాణ్యత లోపంతో కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

## భారీగా తరలివచ్చి.. స్వాగతం పలికి



- అనారోగ్యంతో చికిత్స పొంది మంచిర్యాలకు వచ్చిన ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు
- హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో జిల్లాకు..
- పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, అనుచరులు
- ఎన్నికల నిర్వహణపై నాయకులకు దిశానిర్దేశం..

**మంచిర్యాల, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర సివిల్ సప్లై అండ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు గురువారం ప్రత్యేక విమానంలో మంచిర్యాల నియోజకవర్గానికి చేరుకున్నారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొంది, కోలుకున్నాక తిరిగి వచ్చారు. కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కొద్ది రోజులుగా హైదరాబాద్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన త్వరగా కొలుకోవాలని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆలయాల్లో పూజలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయన కొలుకొని జిల్లాకు రావడంతో ఆయన అనుచరులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భారీ కాన్వాయ్‌తో మంచిర్యాల పట్టణంలోని రోడ్లన్నీ సందడిగా మారాయి. ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకొని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో సమీక్షించి జిల్లా కాంగ్రెస్ నాయకులతో మాట్లాడారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు జరుగుతున్న అభివృద్ధి పనులను ఆపేది లేదని మరిన్ని అభివృద్ధి పనులను చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



### ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి జిల్లా గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, మెప్మా అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గ్రామీణ అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఐ కె పి, డి సి ఎం ఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన 2025-26 వానకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలని సమకూర్చాలని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, మద్దతు ధర ప్రకారం సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయాలని తెలిపారు. అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు సందర్శించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, మెప్మా పిడి., డిసిఎంఎస్ మేనేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభయారణ్యంలో కాలుమోపిన పులి

- ఇంధన్‌పల్లి అటవీప్రాంతంలో సంచారం
- మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ నుంచి పెద్దపులి రాక
- అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు
- సీసీ కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణ అటవీ సిబ్బంది
- వచ్చిన పులి చంపిన ఆవును తిన్నట్లుగా గుర్తింపు
- పులి రాకను గోప్యంగా ఉంచుతున్న అధికారులు..

**జన్నారం, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రంలో ఎట్టకేలకు పెద్ద పులి కాలుమోపింది.. దీంతో పులల రాకకోసం ఎదురుచూపులకు తెరపడింది. జన్నారం అటవీ డివిజకు పులి వచ్చినట్లు తేలదంతో పులి కదలికలను గమనించేందుకు అటవీ అధికారులు అప్రమత్తం అయ్యారు. ఎఫ్‌డీవో రామ్మోహన్, రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ సిబ్బందితో కలిసి పులి పాదముద్రలను గుర్తించి ఆ వైపున సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణకు సిబ్బందిని అప్రమత్తం చేశారు. హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు, అటవీ సిబ్బంది పులి కదలికలపై పర్యవేక్షణ చేస్తున్నారు. బుధవారం ఆవును చంపిన పులి గురువారం కూడా ఆ ఆవు మాంసాన్ని తిన్నట్లు అధికారులు గుర్తించారు. సీసీ కెమెరాలకు పులి చిక్కినప్పటికీ కదలికలు బయటకు వస్తే ప్రమాదం ఉన్నందున అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. పులి సంచరిస్తున్నందున అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌డీవో రామ్మోహన్ సూచించారు. ఆవు యజమానికి పరిహారం అందేలా చూస్తామని తెలిపారు. అదే విధంగా అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నందు ఎవరైనా ఉచ్చులు బిగించినా, విద్యుత్ తీగలు అమర్చినా కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ హెచ్చరించారు. ప్రజలెవరూ భయపడాల్సిన అవసరం లేదని, పశువుల కాపరులు అడవికి వెళ్లకుండా ఉండడమే మంచిదని ఆయన సూచించారు. సెక్షన్ అధికారులు రవి, హన్మంత రావు, హిటికాస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# బొప్పారం అడవుల్లో అరుదైన శిలాజాలు

## గుర్తించిన పరిశోధకులు, అధికారులు

**బెల్లంపల్లి, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిలా జిల్లా చెన్నూరు బొప్పారం అటవీ ప్రాంతం అరుదైన శిలా సంపదకు ప్రసిద్ధి గాంచింది. రాక్షస బల్లులు, రాతి శిలాజాలు అటవీ ప్రాంతంలో అరుదైనవిగా ఘనతకెక్కాయి. అంతరించిపోతున్న శిలాజాల ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు అర్కియాలజిస్టులు, సింగరేణి బొగ్గు అన్వేషణ విభాగం అధికారుల బృందం పరిశోధన కోసం పర్యటించారు. గురువారం చెన్నూరు బొప్పారం అటవీ ప్రాంతంలో పర్యటించి పాజిల్స్‌ను కనుగొన్నారు. వీటిని హైదరాబాద్ కేంద్రంగా మ్యూజియంలో ఈ శిలాజాల విశిష్టతను చాటి చెప్పనున్నారు. ప్రజల అవగాహన కోసం మ్యూజియంలో ఈ శిలాజాలను ప్రదర్శించనున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పురావస్తు మ్యూజి యం శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జునరావు కుతాడి ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి సాంకేతిక బృందం, సింగరేణి ఎక్స్ ఫ్లోరేషన్ అధికారులు సంయుక్తంగా చెన్నూరు గోపారం అడవులు పర్యటించారు. చెన్నూరు బొప్పారం ఫారెస్ట్ డివిజన్‌లోని, పాజిల్స్ కోసం విస్తృతంగా పరిశోధన జరిపారు. బొప్పారం అడవుల్లో వృక్ష, జంతు శిలాజాలకు సంబంధించిన పాజిల్స్ ను సేకరించారు. ఈ పాజిల్స్ 230 మిలియన్ సంవత్సరాల క్రితానికి చెందిందని పరిశోధకులు చెప్పారు. బొప్పారం అటవీ ప్రాంతంలో శిలాజాల నిక్షిప్త స్థలాన్ని గుర్తించడానికి అర్కిటాలజిస్ట్ లు, సింగరేణి బొగ్గు అన్వేషణ విభాగం నిపుణులు ఎంతో శ్రమించాల్సి వచ్చింది. ఈ పరిశోధనలో సేకరించిన పాజిల్స్ అన్నిటిని కూడా తెలంగాణ స్టేట్ మ్యూజియంలోని సందర్శికుల నిమిత్తం ప్రదర్శిస్తామని అధికారులు తెలిపారు. ఈ శిలాజాల.స్థల పరిశోధనలో పురావస్తు శాఖ ఉపసంచాలకులు డాక్టర్ పి.నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, ఎన్. సాగర్ అసిస్టెంట్ డైరెక్టర్, రామగుండం సింగరేణి జియాలజిస్ట్, డీవైజీయం హనుమంత్, చైయిన్ మెన్ దేవేందర్ పాల్గొన్నారు.



# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పిలుపు

### ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో సమీక్ష

**ఆదిలాబాద్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికలో భాగంగా ముందుగా నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలలో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి ఆదేశాలతో క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాద్ రూరల్, మావల, సాత్నాల మండలాల పరిధిలోని గ్రామ పంచాయితీల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు మండలాలలోని ఆయా గ్రామపంచాయితీలలో సర్పంచ్, వార్డ్ మెంబర్లకు పోటీపడే అభ్యర్థులకు నామినేషన్ విషయంలో దిశానిర్దేశం చేశారు. ఆశావహులు గ్రామాల వారీగా తమ పేర్లు కార్యాలయంలో నమోదు చేయించుకున్నారు. రానున్న ఎన్నికలకు ఇవి పునాది వంటివని ఇక్కడ బలంగా తయారై ఎన్నికల్లో విజయం సాధిస్తే అదే ఊపుతో మిగతా ఎన్నికలలో సత్తా చాటేందకు దోహదపడతాయని డీసీసీబీ చైర్మన్ అన్నారు. పంచాయతీలలో పార్టీ మద్దతుతో ఎవరు పోటీ చేసినా గ్రామంలోని మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గెలుపుకోసం సహకరించాలన్నారు. గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ రావు, గంగాధర్, లోక ప్రవీణ్ రెడ్డి, గుడిపల్లి నగేష్ , శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుమన్




**మంచిర్యాల, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. గురువారం బీఆర్ఎ స్ భవన్‌లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలతో కలిసి ఆయన మాట్లాడారు. కార్యక్రమం విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దీక్ష చేపట్టిన (దీక్షా దివస్) రోజున కార్యకర్తలు, నాయకులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మికులు, అనుబంధ సంఘ సభ్యులు పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల జీవన భద్రతకు ప్రత్యేక చట్టం



**నిర్మల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

పత్రికల స్వేచ్ఛపై కొన్ని ప్రభుత్వాలు వివక్ష ధోరణి విడనాడి పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులకు భద్రతకు భరోసాకు కొత్త చట్టాలు రావా లని సీనియర్ పాత్రికేయుడు కట్ట నాగయ్య చారి గంగాధర్ పెన్షన్లను సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసీ లింగన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ప్రెస్ డే సంబురాలకు హాజరయ్యారు. సీనియర్ పాత్రికేయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక రంగంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ పాత్రికేయులు వారు రాసిన కథనాలపై ప్రజలకు అనుబంధంగా ఉంటే మంచి గుర్తిం పు వస్తుందన్నారు. పాత్రికేయులకు కనీస వేతనాల చట్టం అమలు చేయాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సీనియర్ పాత్రికేయులు చారి, పత్తి శివప్రసాద్, నిర్మల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాసం శ్రీధర్, లక్ష్మీనారాయణ, పలువువు పాత్రికేయులు పాల్గొన్నారు.



# న్యాయం చేసేవరకు దీక్ష విరమించేది లేదు

## రెండవ రోజుకు చేరిన సోయా రైతు దత్తాత్రి దీక్ష

**ముథోల్, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

నాణ్యత పేరుతో రైతులకు ఇబ్బందులకు గురి చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ రైతు పడకంటి దత్తాత్రి కుంటాల తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆమరణ దీక్ష రెండవ రోజు కొనసాగింది. పలువురు రైతులు మద్దతు తెలిపారు. జిల్లా కలెక్టర్, మార్క్‌పేడ్ అధికారులు వెంటనే స్పందించాలని, ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. వర్షపాతం పరిస్థితుల కారణంగా ఏర్పడిన అవంతరాలకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని నాణ్యత లోపం పేరుతో సాకులు చెబుతూ రైతులకు మోసం చేస్తే న్యాయం చేయకపోతే దీక్షను విరమించేది లేదని సిద్ధమేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే నాపేడ్ ద్వారా వాపస్ పంపిన సోయా బస్తాలను తిరిగి గోదాముకు తరలించాలని, ఎలాంటి షరతులు లేకుండా సోయా కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అన్ని స్థానాల్లో టీడీపీ పోటీ

**బెల్లంపల్లి, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

రానున్న కాలంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ తన పూర్వ వైభవాన్ని తిరిగి సంతరించుకుంటుందని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మంచిర్యాల జిలాలోని బెల్లంపల్లి పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా, మంచిర్యాల జిల్లాలోని అన్ని సర్పంచ్ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని, పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.




# అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి

## మంచిర్యాల డీసీపీ భాస్కర్



**మంచిర్యాల, నవంబర్ 27 (ప్రభాత సమాచారం)**

యువత రాజకీయాల్లో రాణించాలని, ఆశయంతో ముందుకు వెళ్లాలని కానీ ఎన్నికల సమయంలో గొడవలకు పోతే కేసులు నమోదవుతాయని డీసీపీ భాస్కర్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం హాజీపూర్ మండలంలో నిర్వహి స్తున్న సాధారణ ఎన్నికల సర్పంచ్, వార్డు సభ్యుల పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియను డీసీపీ పరిశీలించారు. సర్పంచ్ ఎన్నికల నా మినేషన్ల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో, భద్రత, శాంతిభద్రతలను పర్యవేక్షించడానికి డీసీపీ నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామి నేషన్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా పటిష్ట భద్రత చర్యలను చేపట్టాలని ఎస్ఐ స్వరూప్ రాజ్‌ను ఆదే శించారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 28 నామినేషన్ కేంద్రా లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే కేంద్రంలోకి అనుమతి ఉన్నట్లు వివరించారు. డీ సీపీ వెంట మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, ఎంపీడీవో సాయివెంకట్ కృష్ణరెడ్డి ఉన్నారు.